## మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ నర్సాపూర్ మున్సిపాలిటీ నామినేషన్ కేంద్రం పరిశీలన

**మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ జనవరి 29 మెదక్ టుడే**




**న్యూస్ ప్రతినిధి** నామినేషన్ ప్రక్రియ రెండవ రోజు కొనసాగుతున్న సందర్భంగా, ఈ రోజు మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్.




మహేందర్ నర్సాపూర్ పట్టణంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా కొనసాగేందుకు తీసుకున్న భద్రతా ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ మాట్లాడుతూ, నర్సాపూర్ పట్టణంలో మొత్తం 12 వార్డులు, 24 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని తెలిపారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటు వేయడంతో మంచి ఓటింగ్ శాతం నమోదైందని గుర్తు చేశారు. అలాగే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలు భయభ్రాంతులకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. నామినేషన్ కేంద్రం పరిసరాల్లో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వాహనాలను దూరంగా పార్క్ చేయాలని సూచించారు. ఎన్నికల అధికారులు, పోలీసుల సూచనలను ప్రజలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఎన్నికలు శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా ప్రజలందరూ సహకరించాలని అదనపు ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అదనపు ఎస్పీ వెంట నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి, నర్సాపూర్ ఎసై రంజిత్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే

**బేతంచేర్ల :** సీఎం సహాయనిధి పేదలకు ఒక వరమని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. గురువారం బేతంచర్ల పట్టణంలోనీ టిడిపి కార్యాలయంలోని 15 మందికి రూ10.14 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. నిరుపేదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చూపిస్తున్న చొరవ అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు బుగ్గల ప్రసన్న లక్ష్మి,మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య, రవీంద్ర నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగులకు ఘన సన్మానం

**సి. బెళగల్** మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారినిగా గిద్దలూరు నిర్వహిస్తున్న ఎం రానెమ్మకు, మరియు మండల మహిళా సమాఖ్య భవనంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న రమేష్ కు , ఉత్తమ ఉద్యోగులుగా, కర్నూల్ కలెక్టర్ సిరి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నందుకు, వారిని మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెమర భీమన్న, శాలువా మరియు పూలమాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలో ఉన్న నాయకుల సహకారంతో, మరియు కార్యాలయ సిబ్బంది సహకారంతో ఈ ప్రశంస పత్రాన్ని అందుకున్నారని, నా విధులకు అన్ని విధాలుగా సహకరించినందుకే ఉత్తమ ఉద్యోగినిగా ఎన్నికయ్యానని వారికి నా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. అనంతరం ఏపీఎం మాట్లాడుతూ నా విధులకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ఏవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి, జూనియర్ అసిస్టెంట్ మంజుల, మరియు వెలుగు సిబ్బంది, తెలుగుదేశం పార్టీ కార్యకర్త బుడ్డన్న, వెంకప్ప, జాన్, ఆర్టిఐ కార్యకర్త జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రానికి చేరుకున్న మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు టి. రవి కిరణ్ ఐ,ఎఫ్ ,ఎస్

**మెదక్ జనవరి 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** ఎన్నికల నియమాల్లో భాగంగా మెదక్ జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు టి రవి కిరణ్ ఐఎఫ్ఎస్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకున్నారు. మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు టి రవి కిరణ్ కు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. జిల్లాలో ఎన్నికల తీరును, మున్సిపాలిటీలను, మున్సిపాలిటీలో వార్డుల గురించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సాధారణ పరిశీలకులు రవి కిరణ్ కు వివరించారు. సాధారణ పరిశీలకులు మెదక్ జిల్లాలోని నాలు మున్సిపాలిటీలలో జరిగే ఎన్నికల సరళిని పరిశీలించనున్నారు.

అనంతరం మెదక్ మున్సిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తో కలసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు సిబ్బంది ఉన్నారు.





## అమీన్‌పూర్‌లో వైభవంగా సమ్మక్క-సారలమ్మ జాతర పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్

**అమీన్‌పూర్ జనవరి 29:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని సమ్మక్క-సారలమ్మ జాతర మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు, ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్ల ఆశీస్సులతో పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విరాజిల్లాలని ఈ సందర్భంగా పృథ్వీరాజ్ ఆకాంక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..అడవి తల్లుల దీవెనలతో ప్రజల కష్టాలు తొలగి, ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలి. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని మొక్కుకున్నాను. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ, ప్రజాసేవే పరమావధిగా ముందుకు సాగుతాం. భక్తిశ్రద్ధలతో జరిగిన ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ సమ్మక్క-సారలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు నీలం భిక్షపతి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాట సునీత రాజు గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల కోలాహలంతో బంధం కొమ్ము ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.





## రైతులకు భూతగాదాలు లేని మెదక్ జిల్లాగా తీర్చి దిద్దాలి

### పక్కగా భూమి యొక్క నక్ష,మ్యాప్,హద్దుల నిర్ణయం

### పటిష్టంగా భూ రికార్డులు

### భూమి ఆక్రమణలకు తావు లేకుండా భూ భారతి భూ రీసర్వే కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ రూలర్ జనవరి 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** జిల్లాను భూ తగాదాలు లేనీ జిల్లాగా తీర్చిదిదలని,ప్రతి భూ కమతానికి సరైన నక్షను,మ్యాప్ ను, హద్దులను నిర్ణయించి, పటిష్టమైన భూ రికార్డులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. భూ భారతి చట్టం భూముల రీసర్వే కార్యక్రమం కోసం మెదక్ మండలంలోని పైలెట్ గ్రామపంచాయతీ అయిన పాషాపూర్ లో బుధవారం గ్రామసభ నిర్వహించారు. భూ భారతి చట్టం భూముల రీసర్వే కోసం నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్, తహసిల్దార్ లక్ష్మణ్ బాబు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..భూ భారతి చట్టం ద్వారా అన్ని భూ సమస్యల పరిష్కారం అవుతుందని తెలిపారు. పాషాపూర్ గ్రామంలో భూ భారతి చట్టం భూముల రీసర్వే కార్యక్రమం నిర్వహించుకోవడనికి గ్రామ సభ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. భూ భారతి భూముల రీసర్వే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రైతులకు పక్కగా భూ హద్దులు, భూమి యొక్క నక్ష, మ్యాప్ లను నిర్ణయించి, పటిష్టమైన భూ రికార్డులను తయారు చేయడమే అని అన్నారు. ప్రతి కమతానికి రీసర్వే చేసి రైతులకు భూ తగాదాలు లేకుండా చూడడమే దీని ముఖ్య ఉద్దేశం అని అన్నారు. డిజిటల్ సర్వే తో హద్దుల నిర్ణయించి ,అక్షాంశ రేఖాంశాలతో సర్వే చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వే తో భూ హద్దులు చెరిగి పోకుండా ఉంటాయని, భూమి ఆక్రమణలకు గురి కాకుండా ఉంటుందన్నారు. ఈ రీసర్వే అనంతరం రైతులు భూమిని ఎక్కడకు వెళ్లిన లేదా విదేశాల్లో సైతం తన భూమిని పరిశీలించుకోవచ్చని తెలిపారు. తర్వాత రోజుల్లో ఈ గ్రామాన్ని నమూనాగా తీసుకొని జిల్లాలోని మరో 23 గ్రామాల్లో భూ భారతి భుముల రీసర్వే చేసి సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న భూములాన్ని రీసర్వే చేసి భూమి సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్... ప్రజలు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.






## ఎమ్మార్పీఎస్ నాయకుడు బాల లక్ష్మన్న అకస్మాత్తుగా మృతి...

### సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండ వీరయ్య...

**కొలిమిగుండ్ల జనవరి 29** కొలిమిగుండ్ల మండలంలోని బెలుము సింగవరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మహిళా నాయకురాలు తిమ్మక్క భర్త బాల లక్ష్మన్న గురువారం నాడు అకస్మాత్తుగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండ వీరయ్య మాదిగ బాల లక్ష్మన్న మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం దండు వీరయ్య మాదిగ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆదుకోవాలని దండ వీరయ్య మాదిగ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో భారత సాహిత్య సంస్కృతులపై చర్చాగోష్ఠి

## దేశ నలుమూలల నుంచి తరలి వచ్చిన ప్రసిద్ధ ప్రొఫెసర్లు

**పటాన్ చెరు జనవరి: 29(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని ఆంగ్లం, ఇతర భాషల విభాగం ఆధ్వర్యంలో 'పరివర్తన దశ: భారతదేశంలో సాహిత్య సంస్కృతులు, సామాజిక-రాజకీయ ఉద్యమాలు' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల చర్చాగోష్ఠిని గురువారం లాంఛనంగా ప్రారంభించారు. భారతీయ సందర్భంలో సాహిత్యం, భావజాలం, సంస్కృతి, సామాజిక పరివర్తనపై విమర్శనాత్మక చర్చల కోసం ప్రముఖ పండితులు, విద్యావేత్తలను ఈ సింపోజియం ఒకచోట చేర్చింది. వలసవాద, ప్రారంభ ఆధునిక భారతదేశంలో సాహిత్యం, భావజాలం, సామాజిక ప్రతిఘటన' అనే అంశంపై అమృత్ సర్ లోని గురునానక్ దేవ్ విశ్వవిద్యాలయం, ఎస్.ఆర్. ప్రభుత్వ మహిళా కళాశాలకు చెందిన డాక్టర్ అమన్ దీప్ కౌర్, డాక్టర్ జగ్వీర్ సింగ్ లతో పాటు గీతం అధ్యాపకుడు డాక్టర్ జోంధలే రాహుల్ హిరామన్ ఉపన్యసించారు. కులాన్ని పున:నిర్వచించడం: 1872 నాటి ఒక తెలుగు నవల' అనే అంశంపై హైదరాబాదు విశ్వవిద్యాలయ విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ అల్లాడి ఉమ, ప్రొఫెసర్ ఎం.శ్రీధర్ కీలకోపన్యాసాలు చేశారు. ఒక నవల ఒకే సమయంలో కల్పితంగా, చారిత్రకంగా ఎలా ఉండగలదో ప్రొఫెసర్ శ్రీధర్ వివరించారు. శతాబ్దాలుగా ప్రబలంగా ఉన్న కుల వ్యవస్థను అది చిత్రించడంలో దాని చారిత్రకత ఉందని, అయితే శ్రీరంగరాజు అనే విజయనగర రాజు లేకపోవడంలో దాని కల్పిత అంశం స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. సోనాబాయి ఒక లంబాడా అమ్మాయి నుంచి నాయక కుటుంబ సభ్యురాలిగా మారడం కూడా వాస్తవికతను కల్పితంగా పునర్నిర్మించడాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఈ కథ ఎంపిక సూచించేదేమంటే, ఆమె లంబాడా మహిళగానే ఉండి ఉంటే, ఆనాటి కుల వివక్షతో నిండిన సమాజం ఈ నవలను అంగీకరించి ఉండేది కాదని, అయితే, అంటరాని కులాల పట్ల నవలా రచయిత వైఖరిని విమర్శించవచ్చన్నారు. ఈ విధంగా ప్రొఫెసర్ శ్రీధర్ సాహిత్యంలో ఆధునికత గురించి కీలకమైన ప్రశ్నలను లేవనెత్తి, హిందూ సమాజ వ్యవస్థకు కేంద్రంగా ఉన్న కులం, గిరిజన దృక్కోణాల ద్వారా శ్రీరంగనాథ చరితము వంటి గ్రంథాలను పున:పరిశీలించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.'వలసవాద స్థానిక సంస్కృతులలో లింగం, లైంగికత, నైతిక ఆందోళన' అనే అంశంపై జరిగిన కార్యక్రమంలో సంబల్ పూర్ లోని గంగాధర్ మెహర్ విశ్వవిద్యాలయ ఆచార్యుడు డాక్టర్ పి.మురళీధర్ శర్మ, వెల్లూరు ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి అధ్యాపకురాలు డాక్టర్ మీను బి., గీతం ఆంగ్ల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ ఆలోచింపజేసే ప్రసంగాలను అందించారు. వక్తలు లింగం, నైతికత, స్థానిక సాహిత్య సంప్రదాయాల మధ్య ఉన్న సంబంధాలను విశ్లేషించారు. జీఎస్ హెచ్ఎస్ ఇన్ ఛార్జి డైరెక్టర్ డాక్టర్ శామ్యూల్ తరు, ప్రొఫెసర్ డీ.ఆర్.పీ.చంద్రశేఖర్, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు కూడా ఈ సింపోజియంలో పాల్గొన్నారు.భక్తి, అంతర్గతత్వం, ఆధునిక భారతదేశంలో నైతిక-రాజకీయ కర్తలను రూపొందించడం' అనే కార్యక్రమంలో రెండో రోజు సింపోజియం ఆరంభం కానుంది. దేవ్ గఢ్ కళాశాలకు చెందిన డాక్టర్ శిఖా మహర్షి, రావెన్ షా విశ్వవిద్యాలయ ఆచార్యులు ఉర్మిశ్రీ బెడమట్ట, గీతం అధ్యాపకుడు డాక్టర్ అభిలాష్ ఉపన్యసించనున్నారు. జవహర్ లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయ ఆచార్యుడు ప్రొఫెసర్ ఉదయ కుమార్ 'సామాజికత యొక్క సాహిత్యం, భాషలు: కేరళ నుంచి కొన్ని గమనికలు' అనే అంశంపై కీలకోపన్యాసం చేస్తారు.ఈ రెండు రోజుల సింపోజియం 'పరివర్తన దశలోని విషయాలు, పరివర్తనాత్మక గ్రంథాలు, ఆధునికత' అనే కార్యక్రమంతో ముగియనుంది. ఇందులో ముంబై లోని ఎస్ఎన్ డీటీ మహిళా విశ్వవిద్యాలయ ఆచార్యులు డాక్టర్ ధ్రుపది చటోపాధ్యాయ, షిల్లాంగ్ లోని ఈశాన్య హిల్ యూనివర్సిటీ ఆచార్యులు డాక్టర్ సోమజ్యోతి మృధా, గీతం-విశాఖ అధ్యాపకుడు ఫుజైల్ అసర్ సిద్ధిఖీ ప్రసంగించనున్నారు. ఈ చర్చలు భారతీయ సామాజిక-సాంస్కృతిక సందర్భాలలో సాహిత్య ఆధునికత యొక్క పరిణామ స్వభావాన్ని, పరివర్తన చెందుతున్న విధానాన్ని ప్రస్ఫుటీకరిస్తాయి.మనదేశంలోని సాహిత్య సంస్కృతులు, సామాజిక-రాజకీయ ఉద్యమాలతో విమర్శనాత్మక సంబంధాన్ని పెంపొందిస్తూ, అంతర్-విభాగ సంభాషణకు ఒక శక్తివంతమైన వేదికను ఈ సింపోజియం అందజేస్తోంది.





# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ రెండవ రోజు కేంద్రం వద్ద బందోబస్తును పరిశీలించిన జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

**మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ జనవరి 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రెండవ రోజు నామినేషన్ ప్రక్రియ సందర్భంగా తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా అదనపు ఎస్పీ శ్రీ మహేందర్ పరిశీలించారు.ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. నామినేషన్ కేంద్రానికి అభ్యర్థితో పాటు ఒకరు లేదా ఇద్దరు ప్రతిపాదకులు మాత్రమే అనుమతించబడతారని స్పష్టం చేశారు. అభ్యర్థులు మరియు వారి అనుచరులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాలను దూరంగా పార్క్ చేయాలని, గుంపులుగా రావడం, నినాదాలు చేయడం, ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడతామని పేర్కొన్నారు. సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ, బారికేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ వంటి భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లాలో శాంతియుత, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ గారి వెంట మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, ఆర్డీఓ జయ చంద్ర రెడ్డి, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఎస్ఐలు సుభాష్ గౌడ్, గంగా రాజు తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.






# ఫిబ్రవరి 5 న రాయలసీమలో నీటి హక్కుల కోసం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జల పోరాట దీక్ష

**కర్నూలు** రాయలసీమలో సాగునీటి మరియు తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫిబ్రవరి 5న పోతిరెడ్డిపాడు వద్ద జల పోరాట దీక్షను చేపట్టనుంది. కూటమి ప్రభుత్వం రాయలసీమకు జీవనాధారమైన నీటిని సరఫరా చేయడంలో నిర్లక్ష్యం చూపుతోందని వైకాపా నేతలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.గురువారం నాడు వైకాపా నేతలు సమావేశమయి దీక్ష కార్యాక్రమాలను ఖరారు చేసారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ రాయలసీమకు నీటిని అందించే ప్రధాన కేంద్రంగా ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా హంద్రీ?నీవా, గాలేరు?నాగారి, తెలుగుగంగ, సంగమేశ్వర, వెలుగొండ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులు నడుస్తాయి. ప్రాజెక్టులు నిలిపివేయబడటంతో రైతులు పంటల సాగులో, గ్రామీణులు తాగునీటిలో, పట్టణవాసులు జీవన అవసరాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఈ సమావేశ కార్యక్రమంలో కర్నూలు ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి , కాటసాని రాంభూపాల్ రెడ్డి , ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ గంగుల ప్రభాకర్ రెడ్డి మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి , ×"కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక , ఆలూరు శాసన సభ్యులు బూసినె విరుపాక్షి బనగానపల్లె మాజీ శాసన సభ్యులు కాటసాని రామి రెడ్డి , జడ్పీ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డా. ఆదిమూలపు సతీష్ , నందికొట్కూరు ఇంచార్జి డా. దారా సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

## మెదక్ మున్సిపాలిటి 24 వ వార్డు బిజెపి అభ్యర్థి సతీష్ పటేల్ కోరారు



**మెదక్ జనవరి 29 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** గురువారం బిజెపి పార్టీ 24 వాడు అభ్యర్థిగా గురువారం నామినేషన్ వేశారు అనంతరం సతీష్ పటేల్ మాట్లాడుతూ పట్టణంలోని 24వ వార్డు ఓటర్ మహాశయులందరికి నమస్కారములతో భారతీయ జనతా పార్టీ సహకారంతో కౌన్సిలర్ గా పోటీ చేస్తూ మీ ముందుకి వస్తున్నాను. మెదక్ పట్టణంలో మరియు 24వ వార్డులో గతంలో కౌన్సిలర్ గా పని చేసిన వారు అభివృద్ధిలో వెనుకబడ్డారు కాంగ్రెస్ టిఆర్ఎస్లకు అవకాశం ఇచ్చారు ఒకసారి భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వండి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు 24వ మన వార్డులో ప్రతి పైసా జవాబుదారితనముగా ఉపయోగిస్తాము. ఉన్న ప్రతి సమస్యను తీర్చడంలో ముందుంటాము. ఉన్న ఓటరు మహాశయులకు విన్నవించేది ఒక్కసారి ఆలోచించండి, మీరు వేసే ఓటు ప్రగతికి బాటగా నిలుస్తుంది .దేశంలో మోడీ నాయకత్వంలో పట్టణాలు పల్లెలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయి. వికసితభారత్ దిశగా అడుగులు వేస్తున్నాయి మన పట్టణాన్ని కూడా అభివృద్ధి దిశగా అడుగులు వేద్దాం. భారతీయ జనతా పార్టీ పట్టణాలను వేగంగా అభివృద్ధి చేస్తుంది మన మెదక్ పట్టణం కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే బిజెపికి మీ ఓటు వేయండి అభివృద్ధిలో భాగస్వాములు కండి ఉన్న ప్రతి సమస్యను తీర్చడంలో మీ ముందుంటాము. పారిశుద్ధ సమస్య, నీటి సమస్య సమస్య మౌలిక వసతులు కరెంటు సమస్య గృహము లేని వారికి గృహాలు అందివ్వడం, నిస్వార్థంగా పనిచేసే వారికి పట్టం కట్టండి ప్రజాసేవకి అంకితం అవుతామని ఒకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధిని చేసి చూపిస్తాముఅని బిజెపి అభ్యర్థి బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్ పటేల్ తెలిపారు24వ వార్డ్ కౌన్సిలర్ బీజేపీ అభ్యర్థి



# గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి

**చేగుంట జనవరి 29 మెదక్ టుడే న్యూస్**చేగుంట మండలం చెట్ల తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన ఎరుకల రవి ఒక సంవత్సరం క్రితం భార్యతో కలిసి మోటార్ బైక్ పైన వెళ్తుండగా యాక్సిడెంట్ అయింది ఇద్దరికీ గాయాలు కాగా ఆస్పత్రిలో చికిత్స కొరకు సుమారు 5 లక్షల రూపాయలు అప్పులు అయినాయి. ఆ యొక్క అప్పులు ఎలా తీర్చాలని తరచూ బాధపడుతూ ఉండేవాడని జనవరి 23 రోజు మధ్యాహ్నం సమయంలో గడ్డి మందు తాగగా గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం రోజున చనిపోయినాడు మృతుని భార్య ఎరుకల యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులుదర్యాప్తు ప్రారంభించారు



# టీబి నివారణ పై అవగాహన సదస్సు

**శ్రీశైలం** నంద్యాల జిల్లా పొన్నా పురం గ్రామంలో టీబీ నివారణపై జిల్లా టీవీ అధికారుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ప్రధానమంత్రి క్షయ వ్యాధి యూత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టారు ఈ అవగాహన కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ యాగంటి రెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివకృష్ణ హెల్త్ విజిటర్ ఉమాదేవి టీబీ హెల్త్ విజిటర్ స్వర్ణలత ఆశా వర్కర్లు సుహాసిని నాగమణి శిరోమణి పాల్గొన్నారు గ్రామ ప్రజలకు క్షయ వ్యాధి లక్షణాలు వ్యాధి వ్యాప్తి చెంది విధానాలు నివారణ చర్యలు అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ఉచిత పరీక్షలు ఉచిత మందుల గురించి విచారించారు రెండు వారాలకు మించి దగ్గు జ్వరము బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచించారు టీవీ పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని మందులు మధ్యలో ఆపకుండా పూర్తిస్థాయిలో వాడాలని ప్రజలకు అవగాహన కల్పించారు